
# నా శ్రీమతి

నారాయణ డి.వి.వి.ఎస్.



''జీవితాన్ని ఒక్కొక్కరు ఒక్కొక్క రీతిలో స్పృశిస్తారు! ఎవరి భావాలు, ఆవేశాలు, స్పందనలు వారివే! ప్రేమ, భక్తి, నాస్తికత్వం, స్నేహాలు, బంధుత్వాలు లాంటివన్నీ కూడా అలాంటి భావావేశాలతో పలు కోణాలలో జీవితాన్ని దర్శించడం వలననే విభిన్న సిద్ధాంతాలు పుడతాయి!''

సురభి వైపు ఆశ్చర్యంగా చూశాను. ''మన పెళ్ళి టాపిక్‌లో ఈ డీవియేషన్ ఎందుకో!'' అన్నాను... ఆమె పదజాలాన్ని మనసులో మెచ్చుకుంటూ.

''నువ్వు ప్రేమే జీవితం! పెళ్ళే సర్వస్వం అంటున్నావు. అవి జీవితంలో భాగాలు మాత్రమే అంటున్నాను నేను. అంతేకాదు వాటిపైన మన అభిప్రాయాలు స్థిరంగా వుండవు''

నాకు పౌరుషం వచ్చింది. ''ఏం కాదు ఊసరవెల్లిలా నేను రంగులు మార్చను'' అన్నాను స్థిరంగా.

ఆమె నవ్వింది. ఆ నవ్వులో నిర్మలత్వం ఉంది. ఆ నవ్వే నన్ను ప్రేమలో పడేసింది.

'ముక్కు మీద కోపం నీ ముఖానికే అందం' అని సన్నగా పాడింది. వీణమీటినట్లుండే గొంతు! సురభి ముఖంలో మళ్ళీ సిన్సియారిటీ కనిపించింది.

''మార్పు జీవితానికి అవసరం. అభిప్రాయాలు కూడా అలా మార్చుకోవాలి. వయసులో ప్రేమే సర్వం అంటాం. పెళ్ళికోసం అందర్నీ ఎదిరిస్తాం. అదే పెళ్ళయి మన పిల్లల పెళ్ళిళ్ళ విషయానికి వచ్చేసరికి ప్రేమ ఆకర్షణలని, అనుభవం మీద చెప్తున్నాం అని లెక్చర్లు ఇస్తాం. అందుకు కారణం మనం పిల్లల మీద పెంచుకున్న ఆశలు. అదే మనుమల దగ్గరకొచ్చేసరికి మా కాలంలో పెద్దల్ని ఇలాగే ఎదిరించామా అని వాపోతాం. కాలం మారిపోయిందని సణుక్కుంటాం. అందుకు కారణం జీవితం నేర్పిన అనుభవాలు. కనుక జీవితం ఒక నదీ ప్రవాహం లాంటిది. అర్థమైందా అబ్బాయి గారూ?''

నేను సన్నగా నిట్టూర్చి ''ఇంత క్లాసు పీకాక ఇంకా అర్థం కాదా టీచర్? ఇంతకీ నా ప్రేమకు పెళ్ళియోగం ఉందో లేదో చెప్పండి'' అన్నాను అర చెయ్యి చూపుతూ.

ఆమె నా నాడి చూస్తున్నట్టుగా చెయ్యి పట్టుకుని ''నీకొక జబ్బు పట్టుకుంది'' అంది ఆలోచనగా ఎటో చూస్తూ.

''అవును డాక్టర్. ప్రేమ ఒక జబ్బు కదా!''

''అవును మైడియర్ పేషంట్. దీనిని మా డాక్టర్లు ఎలిడ్స్ వ్యాధిగా చెప్తారు''

''అవునా! ఎలిడ్స్ అంటే ఏమిటి డాక్టర్?'' అమాయకంగా ముఖం పెట్టి అన్నాను.

''అక్వైర్‌డ్ లవ్ ఇమ్యునిటీ డెఫిషియన్సి సిండ్రోమ్! తిండి సయించదు. నిద్ర పట్టదు. ఏ పనీ చెయ్యబుద్ధికాదు. నీర్సంగా ఉండి కలలలో మునిగి తేలుతూంటారు. ప్రేమ అంటూ కలవరిస్తారు'' అందామె మరింత సిన్సియర్‌గా.

''ఎగ్జాట్లీ మేడమ్! మరి దీనికి మందేమిటి డాక్టర్!''

''పెళ్ళి మా తాతగారిని కలవాలి''

''ఆయనో పెద్ద డాక్టరా మేడమ్''

ఆమె మళ్ళీ ముఖంలో సీరియస్‌నెస్‌ని నింపుకుంది. ''సందీప్! సరదా కట్టిపెట్టు. మా తాతగారి నిర్ణయమే ఫైనల్. ఆయన ఒప్పుకుని తీరాలి!''

''నాకు చిరాకు కలిగింది. ఎప్పుడూ తాతగారినే స్మరిస్తావు. ఒక ముసలాడి చేతిలో మన ప్రేమని పెట్టి నీ చేతులు దులుపుకుంటావా?''

ఆమె కోపంగా చూసింది.

''కోపంలో నీ అందం చెలరేగుతోందే బుల్ బుల్!'' అని ఆటపట్టించాడు. ఆమె కాస్త ప్రసన్నమై అంది.

''సందీప్! నాకు అమ్మలేదు. ఆమె పోయాకా నాన్న వేరే పెళ్ళి చేసుకున్నాడు. తాత పెంపకంలో పెరిగాను. ఆయనే నాకు ప్రాణం. ఆయన మాటే నాకు శిరోధార్యం. నాకున్నది ఆయనొక్కరే. నీకైతే తమ్ముడున్నాడు. ఇద్దరు చెల్లెళ్ళున్నారు. వాళ్ళ బాధ్యత నీపై ఉంది. మనది మధ్యతరగతి కుటుంబాలు. బాధ్యతల్ని వదిలిపెట్టి స్వార్థం చూసుకోలేము. పెద్దల అంగీకారం మనకి అవసరం!''

సురభి చెప్పేది నిజం. ఆమె మొదటి నుండి ఈ మాట చెప్తోంది. సురభి అందమైనదే కాదు స్వచ్ఛమైన మనసున్నది. ఆమె సీనియర్ ఇంటర్ చదువుతున్నప్పుడు నేను డిగ్రీ ఫైనలియర్ చదువుతున్నాను. ఒకే క్యాంపస్‌లోని విద్యాసంస్థలు కనుక, తొలి పరిచయం అయిన తర్వాత మేము తరచు కలుసుకున్నాం. కాలేజ్ పరిచయాలు అప్పుడప్పుడు కలుసుకోవడానికే పరిమితమయ్యాయే కాని పార్కులు, సినిమాలకు, ప్రేమలేఖలకు దారి తియ్యలేదు. అందుకు సురభే కారణం. నాకు కూడా పెళ్ళి కాకుండా తిరగడాలు అంతగా ఇష్టం లేదు. కానీ సురభిపైనా ప్రేమ రోజురోజుకు పెరుగుతూనే ఉంది శ్రావణమాసంలోని గోదావరి వరదలా.

మా ప్రేమ మాటలు పెళ్ళి మాటలు కావడానికి నాకు రెండేళ్ళు పైనే పట్టింది. ఈలోగా నాది ఎమ్.ఎస్.సి పూర్తవడం, బాంకు టెస్ట్ వ్రాసి సెలక్టయి ఉద్యోగిని కావడం కూడా జరిగింది. ఆమె మాత్రం ఇంటర్ తర్వాత చదువు మానేసింది. ఖాళీగా ఉండడం ఇష్టంలేక ఇంట్లోనే ఉండి హిందీ పరీక్షల్ని పూర్తిచేసింది.

'చాలామంది తోడుకోసం పెళ్ళాడుతారు! కొందరు పెళ్ళాడి తోడుగా నిలుస్తారు'

మా యిద్దరిలో ఎవరు ఎవరికి తోడు అన్నది నేను చెప్పలేను కానీ సురభికి ఇంతకాలం పెళ్ళికాక పోవడం నా అదృష్టం అని మాత్రం చెప్పగలను. ఆమె తాతగారిని కలవాలని నిర్ణయించుకున్నాను.

ఆశగా సురభి నా సమాధానం కోసం చూస్తోంది. ''పలికెడువాడు..పలికించెడివాడు..ఆ రామభద్రుడే'' అన్నాను ఆమె చేతుల్ని ఒత్తుతూ.

''మా తాతగారిని ఎప్పుడు కలుస్తావు? రేపు మంచిదే'' ఆశగా అంటూంటే ఆమెకు నాపైన ఉన్న ప్రేమ నాకు అర్థమైంది. నేను ఇంక ఆలస్యం చేయలేను. ఆమెని వదిలి నేను ఉండలేను.

''చాలామంది కలలు కంటారు!

కొందరు తమ కలల్ని సాకారం చేసుకుంటారు''



## బిపాషా సంబరం

**నల్లపిల్ల బిపాషా బసు బాలీవుడ్‌లోకి అడుగుపెట్టి దశాబ్దం అవుతున్నా ఇంతదాకా హాలీవుడ్ అవకాశం రాలేదు. ఇన్నాళ్ళకి ఆమె కల ఫలించిందిట. అతి త్వరలోనే బిపాషా ఓ హాలీవుడ్ సినిమాలో నటించబోతోంది. 18వ శతాబ్దంలో జరిగినట్టుగా నిర్మాణం కాబోయే ఈ విభిన్న కథాచిత్రంలో కేవలం నాలుగే పాత్రలు ప్రాధాన్యం కలిగి వుంటాయిట. వాటిలో బిపాషా ఓ పాత్ర పోషిస్తోందిట. ఇండియా, ఆస్ట్రేలియా దేశాల్లో ఈ చిత్రం షూటింగ్ జరుపుకుంటుంది. ఈ సినిమాతో తను కూడా ఇంటర్నేషనల్ స్టార్‌గా గుర్తింపు సంపాదించుకుంటానని తెగ సంబరపడుతోంది బిపాషా.**

నేను సురభితో కన్న కలల్ని నిజం చేసుకోవాలి.

మరునాడు రామభద్రుడుగారిని కలిసాను. ''మనమధ్య బీరకాయ పీచు సంబంధం వుంది బాబూ'' అన్నాడాయన పరిచయాలు అయ్యాకా.

''మంచిది చూసుకుని మీ వాళ్ళని కలుస్తాను. అందరం ఒకటైనప్పుడు అభ్యంతరాలేం ఉంటాయి'' అన్నాడాయన.

ఆయనకి నేను బాగా నచ్చానని సురభి తర్వాత చెప్పింది.

ఒక శుభముహూర్తాన సురభి పేరు ముందు శ్రీమతి చేరింది. నా యింటిపేరుని తన స్వంతం చేసుకుంది. సురభిని మొట్టమొదటిసారి ఒక పెళ్ళిలో చూసినప్పుడు నా మనసు మిస్సయిపోయి తిరిగి వచ్చి నాకు తోడై నీడై నిలిచింది మా పెళ్ళితో.

పెళ్ళయ్యాకా నన్ను 'మీరు' అని సంబోధిస్తూంటే కొత్తగా అనిపించింది.

''భర్తని ఏకవచనంతో పిలవడం

మీ ఇళ్ళలో లేదని మీ చెల్లి చెప్పింది. అయినా మన సంస్కృతిని గౌరవించడం కూడా అవసరం'' అంది కారణం చెప్తూ.

''చాలామంది కష్టపడితేనే జీవితం అంటారు!

కొందరు కష్టాన్ని ఇష్టంగా మార్చుకోవడమే జీవితం అంటారు!! నేను కష్టాన్ని నమ్మినవాడ్ని. అందుకే బాంకు ఉద్యోగంలో నేను కష్టించాను. రెండు [illegible]ాలా పనిచేయడం నా మనస్తత్వం కాదు. అందుకే ఇంటి విషయాలు సురభికి వదిలేశాను. ఆమెని, ఆమె సమర్ధతని ఎప్పుడూ గౌరవిస్తాను.

కాలండర్లలో తిథులు, రోజులు మారి కాలాన్ని ముందుకు నడిపాయి!

నేను బాంకులో ఆఫీసర్‌గా ప్రమోట్ అయ్యాను. ఇంట్లో ఇద్దరు పిల్లలకు తండ్రిగా ప్రమోషన్ కొట్టేశాను.

ఒకరోజు సురభి అంది. ''మన పాప, బాబు చదువుతున్న స్కూలు వాళ్ళు అడిగారు. హిందీ టీచర్ కావాలట! జీతం రెండు వేలిస్తామన్నారు!''

''ఇన్ని బాధ్యతలు మోస్తున్నావు చాలవా? పైగా ఉద్యోగమా?'' అన్నాను.

''మీకొచ్చే ఆరువేలు మనకి కటాకటిగా సరిపోతోందండీ!''

''కావచ్చు. పిల్లల చదువులకి, మా నాన్నకి పంపడానికి, సేవింగ్స్‌కి అంటూ దేనికవి కేటాయింపులైనప్పుడు ఇంకేం మిగులుతాయి?''

''అవి అవసరమే కదా! మరి చెల్లెలికి సంబంధం చూస్తున్నారు. మరో చెల్లెలు పెళ్ళికెదుగుతోంది. వాళ్ళ పెళ్ళిళ్ళు ఎలా చేస్తారు? రెండువేలంటే తక్కువా? ప్లీజ్ ఒప్పుకోండి. ముగ్గురం కలిసి వెళ్తాం, కలిసి వస్తాం. ఆటో ఖర్చులు కలిసొస్తాయి కూడా'' గట్టిగా నవ్వాను నేను. సరేలే అన్నాను. ఆమె సంతోషంగా వెళ్ళింది వంటింట్లోకి.

''చాలామంది జీవితంలోని సుఖాలు పంచుకుంటారు!

కొందరు కష్టసుఖాలతోపాటు బాధ్యతల్నీ పంచుకుంటారు!!''

నేను జీవితాన్ని ప్రేమిస్తాను. విలువలతో కూడిన జీవితం ఆస్తిలాంటిది. నాకు ఇప్పటివరకు పెద్ద ఆస్తిగా ఉన్నది సురభే! అందుకే దానిని కాపాడుకోవడానికి, సంతోషపెట్టడానికి నేను ఎంతో కొంత చెయ్యాలి. అందుకే బాంకు వాళ్ళందరూ ఏర్పాటు చేసిన బాంకు కాలనీలో రెండు సైట్లు కొనిపెట్టాను.

''ఇద్దరి పిల్లలకి చెరొకటి'' అంది సురభి ఆనందంగా.

''మరి..మనిద్దరికో'' అన్నాను.

''మీరే చెప్తారుగా. నేను మీకు, మీరు నాకు'' అంది. ఇద్దరం నవ్వుకున్నాం.

సురభి సంపాదనతో..నిజం చెప్పకపోవడమెందుకుగాని..ఇంట్లో చాలా రిలీఫ్ వచ్చింది. స్కూల్లో మేనేజ్‌మెంట్ సురభిని చదువుకొనసాగించమని డిగ్రీ పూర్తయితే జీతాలు బాగా పెరుగుతాయని చెప్పారట!

దానితో ఆమె ఒకరోజు చదువు విషయం ప్రస్తావనకు తెచ్చింది.

''నీకేమన్నా మతివుందా! ఇన్ని బాధ్యతల మధ్య మళ్ళీ చదువొకటా?'' అని ఒప్పుకోలేదు నేను. తను చిన్నబుచ్చుకుంది.

రాత్రి సముదాయించబోయాను. ''మీరు నా ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని చెప్పారు. ఒప్పుకుంటాను. మరి మీరు రోజులో పన్నెండు గంటలు పనిచేస్తున్నారుగా! ఆరోగ్యంగా లేరా? మనసు ఆరోగ్యంగా ఉండాలి. నేను పని చెయ్యడంలోనే ఆనందాన్ని పొందుతాను. మీలాగే. కనుక నా ఆరోగ్యానికేం ఫరవాలేదు''

''నువ్వు జగమొండివి, కనిపించవు'' అన్నాను ఆమె బుగ్గల్ని ఆప్యాయంగా రాస్తూ.

''మీరు మాత్రం తక్కువా ఫీల్డ్ ఆఫీసరు గారూ? రణపెంకి కారూ'' అంది.

''అదిసరే మీ తాతగారు ఒక్కరూ ఆ గ్రామంలో ఎందుకుట! పైగా ఇల్లు కూడా నీ పెళ్ళి కోసం అమ్మేశారని చెప్పావు. అద్దె ఇస్తూ ఆ వూళ్ళో ఎందుకు? మంచి ఆసుపత్రి కూడా లేదక్కడ!'' అన్నాను సడన్‌గా రామభద్రుడు తాతగుర్తొచ్చి.

''మరెక్కడ ఉండాలిట?''

''ఇది ఆయన ఇల్లు కాదా? నాకు మాత్రం తాతగారు కాదా?''

సురభి కళ్ళలో వెలుగు కనిపించింది. ''నిజంగా చెప్తున్నారా?'' అని అడిగింది.

''నిజంగానే. నేనే లెటర్ రాస్తాను. ఇద్దరం వెళ్ళి తీసుకొద్దాం. నాకు ముందు తెలిసివుంటే మన పెళ్ళికోసం ఆ ఇల్లు అమ్మనిచ్చేవాడ్ని కాను'' అన్నాను.

ఆయన ముందు వద్దన్నా నా మాట కాదనలేకపోయారు. సురభి చదువుకుంటోందని తెలిసి ఆయన చాలా సంతోషించాడు. ''నా ఆరోగ్యం దెబ్బతిని నా కోసం చదువు ఆపేసింది బాబూ! పోన్లే...చదువుకోవడం దాని కెంతో ఇష్టం. నువ్వు చదివించడం చాలా సంతోషంగా వుంది'' అన్నాడు.

ఇంటినుంచి ఫోన్ చేశాడు నాన్న. ఇద్దరి చెల్లెళ్ళకి ఒకేసారి మంచి సంబంధాలు వచ్చాయిట. ఆరు లక్షలు ఖర్చవుతాయని సగమైనా నన్ను పంపమని ఫోన్ సారాంశం!

## దశ తిరిగేనా?

**మొత్తానికి సలోనికి 'మర్యాదరామన్న' తర్వాత హీరోయిన్‌గా ఓ సినిమా వచ్చిందిప్పుడు. టైటిలేంటో తెలుసా? 'తెలుగు అమ్మాయి'. నలుగురు కొత్త కుర్రాళ్లు హీరోలుగా నటించే ఈ చిత్రంలో 'తెలుగు అమ్మాయి'గా సలోని నటిస్తుందిట. 'మర్యాద రామన్న' సినిమాలో 'తెలుగమ్మాయి...తెలుగమ్మాయి' అంటూ ఓ పాట వుంది. బహుశా ఆ పాట ఇన్‌స్పిరేషన్‌తోనే కాబోలు ఈ సినిమాకీ టైటిల్ పెట్టినట్టున్నారు. ఈ సినిమాతోనైనా సలోనికి మరిన్ని అవకాశాలు వస్తాయేమో!**



నా గుండెల్లో రాయి పడింది. మూడు లక్షలు ఎలా తేవాలి? సురభితో ఈ విషయం చెప్పినప్పుడు ఆమె ధైర్యం చెప్పింది. ఒకేసారి బాధ్యతలు తీరుతున్నాయి. పెద్దకొడుకుగా సగం బాధ్యత మీరు తీసుకోవడం అవసరమే అంది. ఆమె అంత పెద్ద సమస్యని కూడా లైట్‌గా తీసుకోవడం నాకు ఆశ్చర్యం కల్గిస్తుంది.

మర్నాడు చెప్పింది. ఇప్పుడు సైటు ఖరీదులు బాగా పెరిగాయి. ఒక సైటుని అమ్మేస్తే రెండున్నర లక్షలు వస్తాయి. మీ ఫ్రెండ్ రాజు కొనడానికి రెడీగా వున్నట్టు వాళ్ళావిడ నాతో చెప్పింది. మీరు నిశ్చింతగా వుండండి అంది హుషారుగా.

పబ్లిక్ రిలేషన్స్ మెయిన్‌టెయిన్ చెయ్యడం సురభికి వెన్నతో పెట్టిన విద్య! అందరితో కలిసిపోతుంది. మా బాంక్ కొలీగ్స్ ఇళ్ళలో ఏ ఫంక్షన్ జరిగినా నాతోపాటు తననీ పిలుస్తారు.

''మరి మిగతా ఏభైవేలు!'' అన్నాను. అది కూడా నాకు పెద్ద సమస్యే!

ఆమె నవ్వి ''మా తాతగారు ఇల్లు అమ్మినప్పుడు మన పెళ్ళి జరగగా మిగిలిన డబ్బుని బాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. దానిని తీసుకోమని ఆయనే అన్నారు'' అంది.

''అప్పుగానే తీసుకుందాం'' అన్నాను షరతు పెడుతూ.

అలాగేలెండి అని నా తల నిమిరింది. నాకు ఆమె పక్కనుంటేనే ఎంతో ధైర్యం!

అన్నగా, పెద్దకొడుకుగా నేను బాధ్యత వహించడం చాలా సహజం. కానీ నాకంటే సురభి ఎక్కువ బాధ్యత తీసుకుంది. స్నేహితులందరూ ఆమెని ఎంతో పొగిడారు. నన్ను అభినందించారు. నాకు గర్వంగా అనిపించింది. కానీ నా ఇంట్లో వాళ్ళే బంధువుల దగ్గర అంటున్న మాటలు నా చెవినపడితే నేను ఆ మాటల్ని జీర్ణించుకోలేకపోయాను.

''మా అన్నయ్య వదిన చేతిలో కీలుబొమ్మ. తన తాతని కూడా మా అన్నయ్య నెత్తెక్కించింది. వాడికి కన్నతల్లిదండ్రుల కంటే పెళ్ళాం తాత ఎక్కువయ్యాడు. వాడు బాంకులో ఒళ్ళు గుల్ల చేసుకొంటుంటే ఈమెగారు కట్టిన చీర కట్టకుండా దర్జా వెలగబెడుతోంది. పైగా ఆ టీచరుద్యోగం ఒకటి! ఏం స్టైల్సో! ఎవ్వరైనా ఇంటికెళితే ఇంతోటి ఆ చిన్న బోడి ఉద్యోగం వంకపెట్టి వెళ్ళిపోతుంది''

నాకు ఏమీ అర్థం కాలేదు. వీళ్ళు నా రక్తం పంచుకుని పుట్టిన వాళ్ళా? వీళ్ళకా నేను సాయం చేస్తున్నది. పెళ్ళి హడావుడిలోనే సురభి మా తమ్ముడు పేపరు చదువుకుంటూంటే

''ఏమ్మా సాయీ అలా ఖాళీగా కూర్చోబోతే కాస్త ఇంటిపని చూడకూడదా? మీ అన్నయ్య ఒక్కరు ఎన్ని పనులు చేస్తారు. పోయి నాలుగు పాల పాకెట్స్ తీసుకురా'' అని చెప్పింది.

దానికి వాడు ''వదినా! ఒక్క నిముషం కూర్చోనివ్వవు కదా. కూలివాడ్ని ఆర్డరు చేస్తున్నట్టుగా చెప్తున్నావు. నేను నీ స్టూడెంట్‌ని కాను. నీ అధికారం నీ ఇంట్లో, నీ స్కూల్లో వెలగబెట్టు'' అనేశాడు. నేను కల్పించుకోబోతే సురభి వారించింది. నేను వెళ్ళి పాలు తెచ్చి ఇచ్చాను.

తర్వాత సురభి ఏడుస్తూ చెప్పింది. ''ఇది మీకు కొత్త. మన పెళ్ళి అయిన ఇన్ని సంవత్సరాలు నేను చాలా పడుతూనే వస్తున్నాను. మీరు కొన్ని విషయాలను పట్టించుకోవద్దు. నేను మీకు చెప్పను''

పిచ్చిది. తన బాధని కనీసం నాతో కూడా చెప్పదు. అన్నీ దిగమ్రింగుతుంది. కాసిన చెట్టుకే కదా రాళ్ళ దెబ్బలు!

ఇప్పుడు. నా ఆదాయం బాగానే పెరిగింది. సురభి కూడా డిగ్రీ పూర్తి చేసి మేనేజ్‌మెంట్ కోటాలో క్లాసులకి అప్పుడప్పుడూ వెళుతూ ఉద్యోగం చేసుకుంటూనే బియెడ్ కూడా పూర్తి చేసేసింది.

రేపోమాపో గవర్నమెంట్ స్కే[illegible] వస్తుందని చెప్పారట! ఇప్పుడు టీచర్స్‌కి [illegible] జీతాలొస్తున్నాయి. కటింగ్స్‌పోను నాకు చేతికొచ్చేదెంతో స్కేలు వస్తే తన జీతం అంతే!

సురభి ముందు చూపునకు కేవలం నా అభినందనలు సరిపోతాయా?

''మన కాలనీలో చాలా ఇళ్ళు వచ్చాయి'' అందోరోజు సురభి.

''అవును సైట్ కొందామంటే దొరకటం లేదట'' అన్నాను.

''ఇల్లు కట్టుకుందామా? పిల్లలు కూడా పెద్దవాళ్ళవుతున్నారు కదా!''

''నిజమే. నాకూ టాక్స్ పర్‌పస్‌లో హౌసింగ్ లోన్ తీసుకోవడం మంచిది''

ఇంజనీర్‌తో ఇల్లు ఎలా ఉండాలో సురభి చెప్పింది. ఇంటిముందు చిన్న లాన్, వెనుక కూడా చిన్నతోట, విశాలమైన హాలు, త్రిబుల్ బెడ్‌రూం, డైనింగ్ రూం, కిచెన్, దేవునిగది క్రింద మా కోసం. పైన రెండు పోర్షన్లు ఉండాలంది.

సుమారుగా ముప్పై లక్షల బడ్జెట్ తేలింది.

''ఇంత ఇల్లు అవసరమా?'' అడిగాను.

''ఎదిగే పిల్లలు. వచ్చేపోయే వారు కూడా ఎక్కువే. లోన్‌ఫెసిలిటీ మీకుందిగా''

''నెలకి సుమారు ఇరవై వేలు కట్టాల్సి వస్తుంది తెలుసా?'' అన్నాను లెక్కలు కట్టి.

''కారు లోన్, హౌస్‌లోన్, ఎల్.ఐ.సి, పి.ఎఫ్ వగైరా అన్నీ కటింగులూ పోను మీ జీతం చేతికొ



## కమల్ పాటలు

**కమల్‌హాసన్‌కి విలక్షణ నటుడిగా గుర్తింపు వుంది. కేవలం నటుడే కాకుండా కథారచయితగా కూడా తన సినిమాలు కొన్నిటికి కథలను సమకూర్చుకున్న కమల్ నటిస్తున్న తాజా తమిళ చిత్రం 'మన్మధన్ అంబు' కోసం ఏకంగా నాలుగు పాటల్ని కూడా రాసేసాడు. వాటిలో ఓ పాటను కూడా స్వయంగా తనే పాడాట్ట కూడా. ఈ చిత్రానికి మన తెలుగు సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ సంగీతాన్ని అందిస్తుంటే హీరోయిన్‌గా త్రిష నటిస్తోంది. డిసెంబరులో విడుదలకు సిద్ధమవుతున్న ఈ సినిమా తెలుగులోకి కూడా అనువాదం అవుతుంది.**

చ్చేది ఆరువేలు. నా జీతం కటింగ్స్‌పోను పద్దెనిమిది వేలు, రెండు పోర్షన్లకు అద్దె పదివేలు వస్తాయి. ఇంతకంటే ఏం కావాలిట?''

''అప్పుడే నువ్వు లెక్కలు వేసేసావా? సురభీ! యూ ఆర్ వెరీ క్లెవర్'' అన్నాను మురిసిపోతూ. కారు కొనాలన్నది నా కలల్లో మరొకటి. సురభికి అది తెలుసు.

''చాల్లెండి సంబరం. మీ ముందు నేనెంత'' అంది నవ్వుతూ.

ఆ నవ్వులో ఆనాటి స్వచ్ఛత ఇప్పటికీ నాకు కనిపిస్తూనే వుంది!

నేను నెలజీతం తెచ్చి సురభి చేతుల్లో పెడితే ఆమె ఎంత తీరువుగా తీర్చిదిద్దుతోందో కనిపిస్తూనే వుంది. కారు కొన్నాం. ఇల్లు పూర్తయింది. అంత బాధ్యతా తనే చూసుకుంది.

బాబు శ్రీహర్ష సి.ఏ. చేస్తున్నాడు. అమ్మాయి మానస మెడిసిన్ చేస్తోంది.

''మనవాడికి అదృష్టం కలిసి వచ్చింది'' అన్నారు రాబందులు ఐమీన్ బంధువులు.

''అదృష్టంతోపాటు పట్టుదల, కృషి గురించి మాట్లాడరేం''

ఆ వైపు ఆశ్చర్యంగా చూశాను. మా పెద్దబావ! 'థాంక్స్ బావా!' అనుకున్నాను మనసులో.

''కారు, స్వంత ఇల్లు..ఇంక ఈవిడని పట్టుకోలేమమ్మా!''

''అదేమిటోనమ్మా..ఆ దేవుడు కూడా.. ఇలాంటి వాళ్ళకే అన్నీ ఇస్తాడు'' విమర్శల్ని వినలేక బయటకు వచ్చేశాను. ఎంత చెట్టుకు అంత గాలి..అన్నట్టు, ఆదాయాలు, ఖర్చులు మధ్య ఎప్పుడూ తీవ్రమైన పోటీ ఉంటూనే ఉంది.

మా చెల్లెళ్ల పిల్లల చదువులకో, తమ్ముడి కొత్త సంసారానికో..రిటైరయి పెన్షన్ సరిపోని మా నాన్న గారికో, ఏదో ఒక అవసరానికి, ఎవరికో ఒకరికి ప్రతీనెలా డబ్బులు పంపిస్తూనే వుంది సురభి.

ప్రతీ చిన్న అవసరానికి ఫోన్ వచ్చేది ఆమెకే! నాకు చెయ్యరు. ఎందుకంటే వాళ్ళ ఉద్దేశ్యం - నన్ను అడిగితే ఇవ్వనని, మందలిస్తానని, నా భార్య చెప్తే నేను వింటానని.

''నువ్వు వాళ్ళేమడిగినా పొంగిపోయి పొగడ్తలకు లొంగిపోయి ఇస్తున్నావు'' అన్నాను హెచ్చరికగా సురభితో.

''అంటే నేను పొగడ్తలకోసం, పేరు కోసం చేస్తున్నానని మీ ఉద్దేశ్యం అయితే నేను చెప్పేది లేదు''

''అది కాదు సురభీ...'' నేనేదో చెప్పబోయాను.

''మనవి మధ్యతరగతి కుటుంబాలు. కాస్త శక్తి వున్న మనం వుంది కదాని సాయం చెయ్యటం లేదు. కుటుంబాలు విడిపోయేది, కలిసేది డబ్బుతోనే. అందుకే మన అనుబంధాలు డబ్బుకోసం, చిన్న చిన్న కీచులాట్లకు బలికాకూడదనే! మనం కష్టపడి సంపాదించుకుంటున్నాం. అంటే మీ వాళ్ళు నమ్మరు. మనకి, తేరగా వస్తోందన్నదే వాళ్ళ అభిప్రాయం. బాంకు ఉద్యోగం అంటే వాళ్ళ దృష్టిలో చాలా గొప్పది. వాళ్ళకు మనం ఏమి చెప్పినా కన్విన్స్ కారు. పోనివ్వండి. డబ్బుకోసమైనా వాళ్ళని రానివ్వండి. మనం బతుకున్నంతకాలమైనా, ఈ వంకతోనే సంబంధాల్ని నిలబెడదాం. తర్వాత అవి ఎలాగూ ఉండవు''

ఆమె చెప్పేది అక్షర సత్యం. ఏడుస్తున్న ఆమెని నేను ఓదార్చే ప్రయత్నం చెయ్యలేదు. నా భుజం మీద తలపెట్టి ఏడుస్తున్న ఆమెని అలాగే పొదివిపట్టుకున్నాను.

కాలచక్రంలో మరో అయిదు స్వాతంత్ర్య దినోత్సవాల్ని దేశం జరుపుకుంది. మా అబ్బాయి ముంబాయిలో పనిచేస్తున్నాడు. చెన్నైలో ఉన్నారు మా అల్లుడు, అమ్మాయి. మేము మా బాంకు కాలనీలో ఇరుగుపొరుగు వాళ్ళతో కలిసిమెలిసి బతుకుతున్నాం. నాకు రిటైర్మెంట్‌కు మరో నాలుగేళ్ళ సర్వీస్ వుంది. ఒకరోజు సురభి నా ప్రక్కకి చేరింది. ఆమె ఏదైనా మాట్లాడాల్సి వస్తేనే అలా చేరుతుంది.

''ఏమిటి విషయం అమ్మాయిగారూ?'' అన్నాను.

''నాకో లక్ష రూపాయలు కావాలండి''

అదిరిపడ్డాను. ''నీకు లక్షతో అవసరమేమొచ్చింది?''

సమస్యే వచ్చింది అంది. ''మీ పెద్దబావగారి పరిస్థితేం బాగాలేదట! ఆర్థికంగా చితికిపోయారు. ప్రయివేటు ఉద్యోగం. అందునా ఆయన వైపు బాధ్యతలు...'' అప్పులు చేసి వడ్డీలతో మునిగిపోయామని ఫోన్ చేసి చెల్లెలు వాపోయిందిట.

''వాళ్ళ కర్మకి మనమేం చేస్తాం? అనుభవించనీ. మన దగ్గర నెట్.కాష్ లేదు''


''మీకీమధ్య ఉద్రేకం ఎక్కువవుతోంది. బి.పి.చెక్ చేయించుకోండి''

''బావ నీతిమంతుడనుకున్నాను. చేతులారా చేసుకున్నదేగా! ఇంటికి లక్ష అప్పా?''

''లక్ష కాదు రెండు లక్షలు. మీ చెల్లెల్ని ఎన్నోసార్లు హెచ్చరించాను. ఆమె భర్త సంపాదనని పట్టించుకోలేదు. తన ఆలోచనే తనది. మీ బావగారు నోరులేని మనిషి. మీకు చెప్పాలని వస్తే మా చెల్లెలు గురించి మాకు తెలుసునని మాట దాటేశారు. ఆయన ఎవరికీ చెప్పుకోలేక ఇలా ఈ స్థితికొచ్చాడు. ఆయన బయట ఏమీ తినడు. వ్యసనాలు అస్సలు లేవు. మరి ఈ స్థితికి కారకులెవ్వరు? మీ చెల్లెలు కనీసం ఒక్కసారి కూడా మీతో చెప్పలేదు.

## 'ధీరుడు' ఏం చేస్తాడు?

**సిద్ధార్థకి ఈమధ్య చెప్పుకోదగిన హిట్టు లేదు. 'బావ' బాగా నిరాశపరిచాడు. ఇక అతని ఆశలన్నీ 'అనగనగా ఒక ధీరుడు' మీదే వున్నాయి. గ్రాఫిక్స్‌కి ఎక్కువగా ప్రాధాన్యత గల ఈ సినిమాకి రాఘవేంద్ర రావు కుమారుడు కోవెలమూడి ప్రకాష్ దర్శకత్వం వహిస్తున్నాడు. కమల్‌హాసన్ కూతురు శృతి తెలుగులో తొలిసారిగా హీరోయిన్‌గా కనిపించబోతుంటే- ఓ నెగటివ్ పాత్రలో మోహన్‌బాబు కుమార్తె మంచు లక్ష్మీప్రసన్న నటిస్తోంది. సిద్ధార్థ కెరీర్‌కి ఈ ధీరుడు ఏం మేలు చేస్తాడో చూడాలి!**



ఇప్పుడేమి మాట్లాడినా లాభం లేదు. పరిస్థితి చేయి దాటింది. మీ బావగార్ని కోర్టుకి లాగబోతున్నారట. అలా జరిగితే ఆయన ఉద్యోగం ఊడుతుంది. మొత్తం కుటుంబాన్ని మీరే పోషించాలేమో. ఆలోచించండి''

నేను తలపట్టుకుని కూర్చున్నాను. ''సురభీ నేను నీకు ఏమీ చెయ్యలేకపోయాను. పెళ్ళయినప్పుడు కొన్న గాజుల జత తప్ప నీకేమీ ఇవ్వలేదు'' అన్నాను బాధగా. ఆమె కళ్ళలో నీళ్ళు తిరిగాయి. ''ఈ అభిమానం చాలు నాకు. ఇవన్నీ ఆలోచించి మనసు పాడు చేసుకోకండి. ముందు సమస్య గురించి ఆలోచించండి''

''సరభీ..నా దగ్గర నిజంగా రెండు లక్షలు లేవు. నమ్ము'' దీనంగా అన్నాను.

''నాకు తెలుసు. నా దగ్గర లక్ష ఉంది. మీరు ఓవర్ డ్రాఫ్ట్ లక్ష తీసుకోండి. ముందు ఆ కుటుంబాన్ని ఆదుకోవాలి. లేకపోతే ఏ మందో మింగి ఛస్తామని ఏడుస్తోంది మీ చెల్లెలు. అన్నంత పని చేస్తే ఎలా? డబ్బుకంటే మనుష్యులు ముఖ్యం''

ఇంక చేసేదేముంది. బాంకుకి సెలవు పెట్టి ఇద్దరం బావ వూరెళ్ళి అన్నీ సెటిల్ చేసి వచ్చాం. ఈ వ్యవహారం తర్వాత మా బంధువర్గంలో మరో మాట వచ్చింది. 'లక్షల లక్షలు వెనకేసుకున్నాడు. కావలసిన చెల్లెలికి ఆమాత్రం చెయ్యడా?' ఈ మాటలు అన్నది స్వయంగా నా తమ్ముడే! ఒకప్పుడు కాలేజ్ ఫీజు కట్టలేక వదిన దగ్గర ఏడ్చిన మరిది ఈ ప్రబుద్ధుడే! నాలో నేనే నవ్వుకున్నాను.

సమర్ధతకి ఈ రోజులో అర్ధం 'పెత్తనం చెలాయించడమే' బాంకులో నాకూ ఇదే పేరుపడింది. బాధ్యతగా ఎవ్వరూ పనిచెయ్యరు. అదేమిటని అంటే లేనిపోని గొడవలు. బాంకులో డ్రాఫ్టని మిస్ ప్లేస్ చేసినందుకు బాధ్యత లేదా అని చిన్నమాట అన్నందుకు నాపై అట్రాసిటీ కేసు పెడతానని బెదిరించిందామె. ఆరోజు నేనుపడ్డ టెన్షన్ ఇంతా అంతా కాదు. ఆ బాధలోపడి కారులో వస్తూ చిన్న ఆక్సిడెంట్ చేశాను. వారం రోజులు ఆసుపత్రిలో రెస్ట్ తీసుకోమన్నారు.

ఈ విషయం తెలిసి మావాళ్ళందరూ వచ్చారు. ''వాడికి ఇంట్లోనూ సుఖం లేదు. బయట ఆఫీసులోనూ సుఖం లేదు'' అంది అమ్మ.

నాకు ఇంట్లో సుఖం లేదని ఆమె ఎందుకనుకుంటోందో నాకర్ధం కాలేదు.

మరోసారి సురభి బాత్రూంలో కాలుజారి పడింది. మడమ వద్ద ఎముక చీలింది. కట్టువేసారు. నెలరోజులు మంచం దిగవద్దన్నారు. అందరూ వచ్చి చూసి వెళ్ళిపోయారు. ఎవరి పనులు వారివి కదా! 'ప్రతీదానికి తగుదునమ్మా అని కల్పించుకుంటే ఇలాగే జరుగుతుంది. మగరాయుడిలాగా సంచరించడం ఆడదానికి తగదు' అన్నారు. బ్యాంకులో నాతో పనిచేసే సత్యనారాయణ అనే కొలీగ్, అతని భార్య మాకు ఆ నెలరోజులు చేదోడువాదోడుగా నిలబడ్డారు.

బహుశా ఇందుకేనేమో రక్తసంబంధీకులకంటే స్నేహితులే బెస్ట్ అనుకుంటారంతా!

''చాలామందికి సరిగా పనిచెయ్యడం తెలియదు. సంపాదించడం తెలీదు. ఖర్చుపెట్టడం తెలీదు. దోచుకోవడం తెలీదు. ఆస్తుల్ని సమకూర్చుకోవడం తెలీదు'' బాగుపడేవాడ్ని చూసి ఏడ్వడం తెలుసు.

''అసూయ! ద్వేషం''

ఇవే - ఈ ప్రపంచాన్ని విషతుల్యం చేస్తున్నవి. మనుష్యులని విడదీస్తున్నవి. ఇవే - గాలి, నీరు, శబ్ద కాలుష్యాలకంటే ప్రమాదకరమైనవి.

కాలం రేస్‌లో ముందుకు సాగుతున్నాం. శ్రీహర్ష పెళ్ళికి అయిన వాళ్ళ సంబంధాలు చాలా వచ్చాయి. అనుకోకుండా నా కొలీగ్ చెప్పిన సంబంధం నచ్చి పెళ్ళిచేశాం. 'భార్య మాటని ఆయన జవదాటడు. మాలాంటి వాళ్ళ సంబంధాలు ఆవిడకి నచ్చవ్' అని మా వాళ్ళ మూతివిరుపుల ప్రదర్శన కొనసాగించారు.

ఈరోజు నేను చాలా హ్యాపీగా వున్నాను. ఒక్క రూపాయి అప్పు లేదు. ఇప్పుడు బాంక్ బాలన్స్‌లన్నీ చూస్తే లక్ష దాకా కనిపించాయి. హఠాత్తుగా నాకో విషయం గుర్తొచ్చింది. పెళ్ళయిన కొత్తలో చంద్రహారాలు వేసుకోవాలన్న సురభి కోరిక మనసులో మెదిలింది.

రేపువెళ్ళి చంద్రహారాలు ఆర్డరు చెయ్యాలి. సురభిని సర్‌ప్రైజ్ చెయ్యాలి అనుకున్నాను. అప్పులేకుండా కొనాలన్నది తన షరతు.

అంతలో టేబుల్ మీద ఫోన్ మ్రోగింది. ''మీ అమ్మగారికి హార్ట్‌స్ట్రోక్ వచ్చింది. ఆసుపత్రిలో చేర్చారుట. మీరు నేరుగా అక్కడికే రండి'' అని సురభి చెప్పేసరికి నేను కంగారుగా లేచాను.

ఆసుపత్రికి చేరుకునేసరికి ట్రాఫిక్ వల్ల గంటన్నర సమయం పట్టింది. బైపాస్ సర్జరీ చెయ్యాలట! రెండు లక్షలు కావాలి.

నేను సురభి వంక చూశాను. ''రేపే ఆపరేషన్. టైము లేదు. బాంకులో బాలన్స్‌లు చూసి వచ్చినంతవరకు తీసుకురండి. మా తాతగారికి కూడా బాగా లేదు. ఆయనని ఇదే ఆసుపత్రిలో వేద్దాం. రాకపోకలకు వీలుగా ఉంటుంది. డబ్బు గురించి బెంగపడకండి. నా నగలున్నాయి. బాంకులో పెట్టండి'' అంది సురభి.

నేను ఆమెవైపే చూస్తూ ఉండిపోయాను.

☆



## మరోసారి తెలుగులో...

**ఆమధ్య అస్త్రం, బ్యాంక్ సినిమాల్లో నెగటివ్ తరహా పాత్రల్ని పోషించిన బాలీవుడ్ నటుడు జాకీ ష్రాఫ్ మరోసారి తెలుగు తెరపై కనిపించబోతున్నాడు. జూనియర్ ఎన్టీఆర్ హీరోగా నిర్మాణమవుతున్న 'శక్తి' సినిమాలో జాకీ విలన్‌గా నటిస్తున్నాడట. 'హీరో' సినిమాతో బాలీవుడ్‌లో హీరోగా రాణించిన జాకీష్రాఫ్ దాదాపు 170 హిందీ సినిమాల్లో నటించాడు. ఇటీవల హిందీలో కూడా విలన్ తరహా వేషాలు వేస్తున్న జాకీకి టాలీవుడ్‌లో 'శక్తి' సినిమా సరికొత్త శక్తినిస్తుందేమో!**